## నేడు మండలంలో ఎమ్మెల్యే చల్లా పర్యటన

సంగెం, అక్టోబర్ 3 : సంగెం మండలంలోని పలు గ్రామాల్లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నేడు(బుధవారం) పర్యటించనున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి తెలిపారు. ఉదయం ఏడు గంటలకు వంజరపల్లి, 9గంటలకు కుంటపల్లి, 10గంటలకు సంగెం, 11గంటలకు తీగరాజుపల్లి, 12గంటలకు సోమ్లాతండా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని సారంగపాణి కోరారు.

## నేడు క్రీడా సామగ్రి పంపిణీ

గీసుగొండ, అక్టోబర్ 3 : గ్రామాల్లో నిర్మించిన క్రీడా ప్రాంగణాలకు నేడు (బుధవారం) క్రీడా సామగ్రి పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. 21గ్రామాలకు వాలీబాల్, క్రికెట్, డంబెల్స్‌తోపాటు క్రీడాకారులకు టీషర్ట్స లను పంపిణీ చేస్తామన్నారు. ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు కార్యక్రమాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

## 'మధ్యంతర భృతి పెంచాలి'

నడికూడ/శాయంపేట, అక్టోబర్ 3 : ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూసిన పీఆర్సీ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం హర్షణీయమని పీఆర్టీయూ నడికూడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరిశెట్టి శ్రీధర్, అచ్చ సుదర్శన్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ మధ్యంతర భృతిని కేవలం 5శాతం ప్రకటించడంతో వేతన జీవులు నిరాశకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచన చేసి 20శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతిని ప్రకటించాలని, అలాగే ప్రమోషన్లు లేని బదిలీల వలన ఎవరికీ ప్రయోజనం ఉండదని, ప్రమోషన్లు ఇచ్చిన వెంటనే బదిలీలు చేపట్టాలని వారు కోరారు. ఎస్టీయూ జిల్లా బాధ్యులు రమేశ్, పీఈటీ సంఘ నాయకులు దేవేందర్, హెచ్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు సంధ్యారాణి, రఘు, రషీద్, నాగరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

## 6న సంగెం మండల సర్వసభ్య సమావేశం

సంగెం, అక్టోబర్ 3 : సంగెం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 6న నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు నిర్వహించనున్న సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని, అలాగే వివిధ శాఖల అధికారులు తమ నివేదికలతో సభకు రావాలని ఎంపీడీవో తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఎన్నారై చేయూత

శాయంపేట, అక్టోబర్ 3 : మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి, ఎన్నారై బాసని వెంకటేశ్వర్లు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ముందుకు వచ్చారు. పాఠశాలలోని బోరు మోటారు మరమ్మతుకు గురై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎన్నారై వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వెంకటేశ్వర్లు రూ.30వేలతో బోరు మోటారును మంగళవారం హెచ్‌ఎం వనం వెంకటేశ్వర్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సదానందం, అజారొద్దీన్, సత్యప్రసాద్, ఉదయశ్రీ, రాజేశ్, సావిత్రి, సామల నిరంజన్ పాల్గొన్నారు.

## నాగేంద్రస్వామి ఆలయంలో పూజలు

గీసుగొండ, అక్టోబర్ 3 : మండలంలోని ఊకల్ నాగేంద్రస్వామి ఆలయంలో మంగళవారం 10మంది భక్తులు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మాలధారణ చేశారు. ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు మాలధారణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగదేవత, ఎంపీటీసీ వీరారావు, భక్తులు పాల్గొన్నారు.

## వంగిన విద్యుత్ స్తంభాలు

శాయంపేట, అక్టోబర్ 3 : మండల పరిధిలోని కొప్పుల గ్రామానికి వెళ్లే దారిలో విద్యుత్ స్తంభాలు వంగిపోయి ప్రమాదకరంగా ఉన్నట్లు రైతులు తెలిపారు. జోగంపల్లి నుంచి బ్రిడ్జి దాటి కొప్పుల గ్రామానికి వెళ్లే మూలమలుపు వద్ద వ్యవసాయ పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలు ఒక పక్కకు ఒరిగిపోయాయి. ఏదైనా ప్రమాదం జరుగక ముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# క్రీడలకు కేసీఆర్ సర్కారు పెద్దపీట

- జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి
- కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



కేసీఆర్ స్పోర్ట్స కిట్లను పంపిణీ చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట, అక్టోబర్ 3 : క్రీడలకు సీఎం కేసీఆర్ సర్కారు పెద్దపీట వేస్తున్నదని వరంగల్‌జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శాయంపేట మండల పరిషత్‌లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి కేసీఆర్ స్పోర్ట్స కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 24గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు సుమారు రూ.12లక్షల విలువైన కిట్లను, ఒక్కో గ్రామానికి 75టీ షర్ట్సను అందజేశారు. అనంతరం గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు కనీసం ఒక గంటపాటు ఆటలు ఆడుతూ మానసికంగా ఉల్లాసంగ ఆరోగ్యంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల్లో యువతను ప్రోత్సహించడంలో భాగంగా కేసీఆర్ స్పోర్ట్స కిట్లను అందించినట్లు తెలిపారు. క్రికెట్, వాలీబాల్, స్కిప్పింగ్, డిస్క్‌త్రో, టెన్నికాయిట్ క్రీడా వస్తువులను అందించామని, వ్యాయామం కోసం డంబుల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లోని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపీడీవో అమంచ కృష్ణమూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, అన్ని గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బతుకమ్మ చీరెలు పంపిణీ



గోవిందాపూర్ జీపీలో బతుకమ్మ చీరెలను చేర్చుతున్న అధికారులు

శాయంపేట, అక్టోబర్ 3 : బతుకమ్మ చీరెలను ఆడబిడ్డలకు అందజేసేందుకు సర్వం సి ద్ధం చేశారు. శాయంపేట మండలానికి 16,32 9 బతుకమ్మచీరెలు చేరాయి. అధికారులు 24 గ్రామ పంచాయతీల్లో చీరెలను నిలువ చేసినట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి చేతుల మీదుగా బుధవారం నుంచి చీరెల పంపిణీ జరుగున్నదని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి వెల్లడించారు. ఉదయం 11.30 గంటల కు సూర్యనాయక్‌తండా, సాధన్‌పల్లి, రాజుపల్లి, మధ్యాహ్నం కాట్రపల్లి, నూర్జహాన్‌పల్లి, అప్పయ్యపల్లి, నరేడుపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, సాయంత్రం హుస్సేన్‌పల్లి, శాయంపేట, ఆరెపల్లి, మాందారిపేట, కొత్తగట్టుసింగారం గ్రామాల్లో చీరలను మహిళలకు గండ్ర జ్యోతి పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే యువతకు ఆట వస్తువులను కూడా పంపిణీ చేస్తారని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.

## కాట్రపల్లి జీపీని శాయంపేటలోనే కొనసాగించాలని వినతి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

శాయంపేట, అక్టోబర్ 3 : మండలంలోని కాట్రపల్లి గ్రామ పంచాయతీని కొత్తగా ఏర్పాటు చేయబోయే ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో కలుపొద్దని, శాయంపేట మండలంలోనే కొనసాగించాలని మంగళవారం గ్రామసభలో ప్రజలు తీర్మానించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్, పరకాల ఆర్డీవో, శాయంపేట తహసీల్దార్, ములుగు కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ కాట్రపల్లి గ్రామంలోని ఉద్యోగులు, విద్యావేత్తలు, వ్యాపారులకు, విద్య, వృత్తి, వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాట్రపల్లి జీపీని శాయంపేటలోనే కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. సర్పంచ్ వనమ్మ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన నూతన మున్సిపాలిటీ భవనం



ప్రారంభానికి సిద్ధమైన నూతన మున్సిపాలిటీ భవనం

పరకాల, సెప్టెంబర్ 3 : పరకాల పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. రూ4.85 కోట్లతో నూతన మున్సిపాలిటీ భవనాన్ని పూర్తి హంగులతో సువిశాలంగా నిర్మించారు. ఇప్పటికే మున్సిపాలిటీ భవన నిర్మాణ పనులు పూర్తి కాగా, మున్సిపాలిటీ ఆవరణలో బీటీ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన మున్సిపాలిటీ భవనాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తిరుణహరి శేషాంజన్ స్వామి తెలిపారు.




రూ.2లక్షల చెక్కును అందజేస్తున్న జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట, అక్టోబర్ 3 : బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తెలిపారు. మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త సాంబారి వినోద్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మంగళవారం గండ్ర జ్యోతి వినోద్‌కుమార్ ఇంటికి వెళ్లి పార్టీ ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును అతని తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం శాయంపేట గ్రామానికి చెందిన దాసరి ఉమేశ్, కొప్పులకు చెందిన కొలిపాక గణేశ్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి వద్దకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, ఉపసర్పంచ్ దైనంపెల్లి సుమన్, ఎంపీటీసీ స్వాతి, రేనుకుంట్ల సదయ్య, కొమ్ముల సదానందం, రాజేందర్ తదితరులున్నారు.



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచులు సంధ్య, కృష్ణమూర్తి

## కుట్టు శిక్షణ ప్రారంభం

నడికూడ, అక్టోబర్ 3 : పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాల మహిళలకు రెండో విడుత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సర్పంచులు బొట్ల సంధ్యారవి, గూడెం కృష్ణమూర్తి, ఎంపీటీసీ కాకర్ల సమ్మయ్య కలిసి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ద్వారా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో మహిళలకు పెద్ద మొత్తంలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉససర్పంచ్ బెజ్జంకి రఘునాచారి, వార్డు సభ్యులు, కుట్టు శిక్షణ ఇన్‌చార్జి శ్రీదేవి, మహిళలు పాల్గొన్నారు.

## 'ఓటు హక్కును వినియోగించుకోవాలి'



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీడీ శ్రీనివాస్

దామెర, అక్టోబర్ 3 : సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని డీఆర్డీఏ ఏపీడీ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓటు హక్కు వినియోగం, ఈవీఎం వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. డబ్బులు, ఇతర ప్రలోభాలకు లోను కాకుండా ఓటును ఉపయోగించుకోవాలన్నారు. సదస్సులో ఎంపీపీ కాగితాల శంకర్, డీపీఎం అనిల్, ఐకేపీ ఏపీఎం ఝాన్సీ, సీఏలు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ తీరుపై భూ నిర్వాసితుల నిరసన



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు

పరకాల, అక్టోబర్ 3 : గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పరకాల డివిజన్‌కు చెందిన పలువురు రైతులు ధర్నా చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చిన రైతులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ తమ గోడు చెప్పుకునేందుకు వచ్చిన రైతులపై ఖమ్మంలో కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వల్ల చిన్న సన్నకారు రైతులకే నష్టం ఎక్కువగా వాటిల్లుతుందని, ఈ రోడ్డు నిర్మాణంతో చా లామంది రైతు కుటుంబాలు రోడ్డున పడుతారన్నారు. వెంటనే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాన్ని బ్రౌన్ ఫీల్డ్ రోడ్డుగా మార్చాలన్నారు. కార్యక్రమంలో లక్కం వేణు, బూర్గుల రాంచందర్, రఘు, సమ్మిరెడ్డి, సూర్యం, మొగిలి, సత్యనారాయణ, ప్ర భాకర్, పరకాల, శాయంపేట, దామెర, మొగుళ్లపల్లి మం డాలకు చెందిన భూ నిర్వాసితులు పాల్గొన్నారు.